# రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే..

**బీసీలే నా బలం, బలగం.. హ్యాట్రిక్ ఖాయం..**

**అన్ని విధాలా న్యాయం చేసేందుకు కృషి చేస్తా..**

**నా రాజకీయ జీవితంలో విజయ్‌కుమార్‌ది చిత్రగుప్తుడి పాత్ర**

**సుడా చైర్మన్ అభినందన సభలో మంత్రి అజయ్**


మంత్రి అజయ్‌కుమార్‌ని సన్మానిస్తున్న నాయకులు

ఖమ్మం, జూన్ 19: రానున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. బీసీలే తన బలం, బలగమని, వారికి అన్ని విధాలా న్యాయం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. బచ్చు విజయ్‌కుమార్ సుడా చైర్మన్‌గా మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని దోరేపల్లి ఫంక్షన్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన విజయ్‌కుమార్ సన్మాన, అభినందన సభలో మంత్రి మాట్లాడారు. సమాజంలో 51 శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారం రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏ ఒక్క వర్గానికో, ఏ ఒక్క కులానికో అన్ని పదవులూ కాకుండా అన్ని కులాలకూ సమానంగా పదవులు ఇవ్వడం, అవకాశాలు కల్పించడమే తన అభిమతమని అన్నారు. 2014 ఎన్నికల్లో తన గెలుపులో ప్రధాన భూమిక పోషించింది కాపులేనని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు తనకు ఎల్లవేలలా అండగా ఉన్నారని గుర్తుచేశారు. ఇంకా కొన్ని కులాల వారికి పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉందని, వారికి త్వరలోనే న్యాయం జరిగేలా కృషి చేస్తానని అన్నారు. తాను రాజకీయాలోకి వచ్చిన నుంచి బచ్చు విజయ్‌కుమార్ తనకు చిత్రగుప్తుడి పాత్ర పోషిస్తూనే ఉన్నాడని, తన స్టేటస్ అంతా అతడిపైనే ఉంచుతున్నానని అన్నారు. అయినప్పటికీ విజయ్‌కుమార్ ఎంతో ఓపికగా ఉంటూ తాను చెప్పిన పనులు చేసుకుంటూ వెళ్తున్నాడని వివరించారు. తన బలగం తనతో ఉన్నంత వరకు తానకు ఓటమి లేదని మంత్రి స్పష్టం చేశారు. టీఎస్ సీడ్స్, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు కొండబాల కోటేశ్వరరావు, కూరాకుల నాగభూషణం, రాయల శేషగిరిరావు, మేయర్ నీరజ, మున్నూరు కాపు సంఘం నాయకులు, బీఆర్ఎస్ నేతలు, వివిధ సంఘాల బాధ్యులు పారా నాగేశ్వరరావు, పులిపాటి ప్రసాద్, పొన్నం వెంకటేశ్వరరావు, కొప్పు నరేశ్‌కుమార్, మెంతుల శ్రీశైలం, పగడాల నాగరాజు, కమర్తపు మురళి, అమరగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అడవుల పునరుద్ధరణే ధ్యేయం

**హరితవనాలు సృష్టించాలన్నదే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం**

**లక్ష్మీదేవిపల్లి హరితోత్సవంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**పాల్గొన్న ఎమ్మెల్యేలు వనమా, హరిప్రియ, మెచ్చా, కలెక్టర్**


ప్లాంటేషన్ వివరాలను వెల్లడిస్తున్న సిబ్బంది

లక్ష్మీదేవిపల్లి, జూన్ 19: అడవుల పునరుద్ధరణే సీఎం కేసీఆర్ ధ్యేయమని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పేర్కొన్నారు. ఊరూరా హరితవనాలు సృష్టించాలన్నదే సీఎం బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందుకోసమే తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని సెంట్రల్ పార్కులో సోమవారం నిర్వహించిన హరితోత్సవంలో ఆయన మాట్లాడారు. తరిగిపోయిన అటవీ సంపదను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ.. మొక్కలు పెంచే కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోనే సాధ్యమైందని చెప్పారు. భావితరాలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలన్న సంకల్పంతోనే సీఎం కేసీఆర్ ఈ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ.. అటవీ సంపదను కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉందని అన్నారు. పోడు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అడవులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అశ్వారావుపేట ఎమ్మెలే మెచ్చా నాగేశ్వరరావు, ఐటీడీఏ పీవో గౌతమ్, జిల్లా అటవీ అధికారి రంజిత్‌నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల, ఎంపీపీ భూక్యా సోనా, జతడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

**హరితోత్సవంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**


మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

అశ్వారావుపేట/ అశ్వారావుపేట రూరల్/ దమ్మపేట, జూన్ 19: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మొక్కలను పెంచి సంరక్షించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన హరితోత్సవంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 9వ విడత హరితహరాన్ని అమలు చేస్తోందని అన్నారు. తెలంగాణను పచ్చలహారంగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. అచ్యుతాపురంలోని నూతన ప్లాంటేషన్‌లో మొక్కలు నాటారు. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అశ్వారావుపేటలో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు జల్లిపల్లి శ్రీరామూర్తి, సోయం ప్రసాద్, పైడి వెంకటేశ్వరావు, తిరుమలరావు, కోదండరాం చారి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, స్వామి, బండి పుల్లారావు, మందపాటి మోహన్‌రెడ్డి, యూఎస్ ప్రకాశ్, చంద్రమోహన్, చిన్నంశెట్టి వెంటనర్సింహం, తాడేపల్లి రవి, గొడవర్తి వెంకటేశ్వరావు, అచ్యుతరావు, కలపాల శ్రీను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**ఎటు చూసినా పచ్చదనమే..**

సీఎం కేసీఆర్ ఎంతో ముందుచూపుతో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. దమ్మపేట మండలం అంకంపాలెంలో నిర్వహించిన హరితోత్సవంలో ఆయన మాట్లాడారు. హరితహారం మొక్కలు పెద్దవవుతుండడంతో ఎటు చూసినా పచ్చదనమే కన్పిస్తోందని అన్నారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎమ్మెల్యే సత్కరించారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబర్చడానికి కారణమైన హెచ్ఎంను మెచ్చా శాలువాతో సత్కరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు దారా మల్లికార్జునరావు, సోడెం లక్ష్మి, లావణ్య, భరత్, వంకా ముత్యాలరావు, కొయ్యల అచ్యుతరావు, రాయల నాగేశ్వరరావు, ప్రభాకర్, రమేశ్, రెడ్డి మళ్ల నాగయ్య, ఆర్‌సీహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రతీ కాలం.. వసంత కాలమే!


మొక్క నాటుతున్న ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందు రూరల్, జూన్ 19: ప్రతీ కాలం వసంత కాలాన్ని తలపిస్తున్నదని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అన్నారు. సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని సుభాష్‌నగర్‌లో హరితోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హరితహారంలో నాటిన మొక్కలతో ప్రతిచోట పచ్చదనంతో కొత్తదనాన్ని సంతరించుకుందన్నారు. విడత వారిగా హరితహారం కార్యక్రమం ప్రతీ పట్టణం, గ్రామాలు, నగరాల్లో జరిగాయన్నారు. నేడు పల్లెలు, పట్టణాలు పచ్చదనంతో నిండి కళకళలాడుతున్నాయన్నారు. పట్టణాల్లోని వార్డుల్లో నాటిన ప్రతీ మొక్క పెరిగి ఏపుగా పెరిగి నీడనిస్తూ చూడముచ్చటగా ఉన్నాయన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించాలంటే పచ్చదనంతో కూడిన చెట్లు, మొక్కలు ఉండడం ఎంతో అవసరమన్నారు. అనంతరం ఫారెస్టు అధికారులతో కలిసి మొక్కలను నాటారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, కౌన్సిలర్లు ఆజామ్, జేకే శ్రీనివాస్, హరిహరక్షేత్రం ఆలయ చైర్మన్ కృష్ణ లోథ్, మహిళా నాయకురాలు, ప్రజాప్రతినిధులు, ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి మొక్కలే మూలం

**నాటిన మొక్కలను బాధ్యతగా సంరక్షించాలి**

**హరితోత్సవంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ**

**హరిత వనాల పచ్చదనంతో ఆరోగ్యం: కలెక్టర్**


బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన పాల్గొన్న కలెక్టర్ వీపీ గౌతమ్, డీఆర్‌డీవో విద్యాచందన

కూసుమంచి, జూన్ 19: సంపూర్ణ ఆరోగ్యానికి మొక్కలే మూలమని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, అంతే బాధ్యతగా వాటిని నాటిన సంరక్షించాలని సూచించారు. పచ్చదనం సంపూర్ణంగా ఉంటేనే వాతావరణం మంచిగా ఉంటుందని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం చేపట్టిన హరితోత్సవంలో కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలోనూ, జాతీయ రహదారి పక్కన ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. హరితహారం కార్యక్రమంలో గ్రామాలన్నీ పచ్చగా కన్పిస్తున్నాయని అన్నారు. హరితహారంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ ప్రతీ గ్రామంలోనూ నర్సరీలను ఏర్పాటు చేస్తుండడం సంతోషకరమని అన్నారు. కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ.. హరితవనాల పచ్చదనంతో మంచి ఆరోగ్యం సమకూరుతోందని అన్నారు. గ్రామాల్లో ముమ్మరంగా హరితహారం మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. జిల్లాలో హరితహారం ప్రగతి గురించి డీఆర్‌డీవో విద్యాచందన వివరించారు. శిరీష, శంకర్‌నాయక్, వెంకట్రాం, బాణోత్ శ్రీనివాస్, ఇంటూరి శేఖర్, కంచర్ల పద్మారెడ్డి, బాణోత్ రాంకుమార్, మీనన్, కరుణాకర్‌రెడ్డి, రామచందర్‌రావు, అప్పారావు, కరుణ, కాసాని సైదులు, కచర్ల వీరారెడ్డి, వేముల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## హరిత తెలంగాణ సాధనకు ప్రభుత్వం కృషి

**హరితోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే రాములునాయక్**


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే రాములునాయక్

కొణిజర్ల, జూన్19: భావి భవిష్యత్ తరాల మనుగడను దృష్టిలో పెట్టుకొని నానాటికి అంతరించిపోతున్న అడవులను సంరక్షించేందుకు కేసీఆర్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా హరితోద్యమం చేపడుతుందని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రాజ్యాతండా ధర్మస్థలిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లెలు పచ్చదనంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం నెలకొంటుందని, వాతావరణంలో ఏర్పడే అతివృష్టి, అనావృష్టిలను నివారించేందుకు చెట్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు. సర్పంచ్‌లు మూడ్ సురేష్, చల్లా మోహన్‌రావు, రాయల నాగేశ్వరరావు, అద్దంకి చిరంజీవి, ఏఎంసీ చైర్మన్ బీడీకే.రత్నం, సొసైటీ అధ్యక్షుడు చెరుకుమల్లి రవి, ఎంపీటీసీలు బానోత్ అనూష, బూరా ప్రసాద్, కోఆప్షన్‌మెంబర్ మౌలానా, ఎంపీడీవో ఆర్.రమాదేవి, ఫారెస్ట్ అధికారి రామ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వై.చిరంజీవి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, ఏవో బాలాజీ, సూడా డైరెక్టర్ బండారు కృష్ణ, వడిత్యా రంగ, పొట్లపల్లి జీడయ్య, చావా విజయ్, తాళ్లూరి చిన్నపుల్లయ్య, చల్లగుండ్ల రమేష్, ఐకేపీ ఏఎంసీ సుశీల పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616